# అక్రమాలను ఎత్తిచూపినందుకే తప్పుడు ప్రచారాలు:

## డీఎంహెచ్ఓ డా. పెండెం వెంకటరమణ

**శుభోదయ డైనమిక్ న్యూస్, ఆగస్ట్ 02, సూర్యాపేట :** బిల్లుల పరంగా జరిగిన అవకతవకలను ప్రశ్నించినందుకే తనపై కొందరు నిరాధార ఆరోపణలు చేసి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ తెలిపారు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తున్న తనపై కావాలనే కొందరు దురుద్దేశంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.
గత కొన్ని రోజులుగా తనపై, కార్యాలయంపై సోషల్ మీడియా మరియు కొన్ని వర్గాల్లో వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, అన్ని నిబంధనల ప్రకారమే జరిగాయని వివరించారు. తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలను మెరుగుపరచడానికి, అక్రమాలను అరికట్టడానికి కృషి చేస్తున్నానని అన్నారు. అందుకే తనపై కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తూ, రాష్ట్రంలోనే మన సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్ని విభాగాలలో ముందు ఉండేలా కృషి చేస్తున్నామని డి ఎం హెచ్ ఓ తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని, అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. తనపై వస్తున్న ఫిర్యాదులన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అవసరమైతే సమగ్ర విచారణకు సిద్ధమని, నిజాలు నిగ్గు తేలాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని, ఎవరి ఒత్తిళ్లకు లొంగేది లేదని స్పష్టం చేశారు. ఆరోగ్యశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని, అవినీతికి




తావులేకుండా చూస్తానని డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ అన్నారు. ప్రజలు కూడా ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్షిప్ డే ని ఘనంగా నిర్వహించుకున్న సుదీర్ఘ బాల్య స్నేహితులు

స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ గేయాలు ఆలపించిన ప్రాణ మిత్రులు.

ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్వచ్ఛమైన స్నేహాన్ని ప్రపంచానికి చాటిన స్నేహితులు.

**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా లోని హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాలలో సుదీర్ఘకాలం వివిధ వివిధ విభాగాలలో రాజకీయ ప్రస్థానంలో పనిచేస్తు ప్రజా జీవితంలో కొనసాగుతున్న బాల్య స్నేహితులందరూ చింతలపాలెం మండల కేంద్రంలో సంతోషంతో కలిసి ఆనందంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని చేతులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ లు కట్టుకొని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం స్నేహితులందరూ కలిసి భోజనాలు చేశారు. చిన్ననాటి విషయాలు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు , హుజూర్ నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ డిసిసి మాజీ కార్యదర్శి ఐల వెంకన్న గౌడ్ కోదాడ మండల ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు భూతం శ్రీనివాస్ ఆర్ఎంపీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజిరెడ్డి హుజూర్ నగర్ యాదవ సంఘం నాయకులు కుందారపు చంద్రం , మాధవరపు ఏడుకొండలు షేక్ నన్నే సాబ్ గోగుల శ్రీనివాస్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ శాఖ సర్పంచ్ కోల లింగయ్య ఆధ్వర్యంలో ఎన్నిక

**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే ఆగస్టు 2** మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామ సర్పంచ్ కోల లింగయ్య ఆధ్వర్యంలో గ్రామ శాఖ ఎన్నుకోవడం జరిగినది ఆదివారం ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్లో అత్యంత ఉత్సవ పూరిత ఎన్నికల సమావేశం విజయవంతంగా ముగిసింది అందరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆమోదంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది గ్రామ శాఖ అధ్యక్షులుగా కా రింగుల లింగమూర్తి గౌడ్. ఉపాధ్యక్షులుగా బత్తిని రవి గౌడ్ . ప్రధాన కార్యదర్శిగా కోల కృష్ణ గౌడ్. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బట్టి పెల్లి సతీష్ గౌడ్ . కోశాధికారిగా బొడ్డు గురవయ్య గౌడ్ . ప్రచార కార్యదర్శిగా తాటికొండ సోమిరెడ్డి. గౌరవ అధ్యక్షులుగా బట్టి పెల్లి నాగ మల్లయ్య గౌడ్. కన్మంతా రెడ్డి వెంకట్ రెడ్డి. సహాయ కార్యదర్శులుగా రాచకొండ సోమయ్య గౌడ్. అర్వపల్లి లింగయ్య. పజ్జూరి చిన్న వెంకన్న. శేష గాని వెంకన్న గౌడ్. గ్రామ సోషల్ మీడియా బట్టి పెల్లి సైదులు గౌడ్. ఉప సర్పంచ్ తాటికొండ సుజిత్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్. బొడ్డు వెంకట్ గౌడ్.యూత్ నాయకులు కోలఅక్షయ్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోలనర్సయ్య గౌడ్. బత్తిని శ్రీనివాస్ గౌడ్. కోల రవి. కోల ఉపేందర్. కారింగుల సైదులు గౌడ్.కారింగుల జానయ్య గౌడ్. కా రింగుల రవి గౌడ్ . కోల సతీష్ గౌడ్. కోల రాము గౌడ్. కోల ఉప్పయ్య గౌడ్. బత్తిని నాగరాజు గౌడ్. బత్తిని జానయ్య గౌడ్ కా రింగుల రవి గౌడ్ . కోలరవీందర్ గౌడ్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# స్కాలర్షిప్‌లు--ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు ఉద్యమించాలి: ధనుంజయ నాయుడు

**నేరేడు చర్ల, శుభోదయ డైనమిక్** హైదరాబాద్: స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఇందుకోసం విద్యార్థి లోకం ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు.హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని ప్రభుత్వం చెప్పడం బాధ్యతారాహిత్యమన్నారు. ప్రభుత్వం పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి, ఎన్నికల హామీ మేరకు డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థుల పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులపై అమలులో ఉన్న జీఓ నెం. 9ను తక్షణమే రద్దు చేయాలని కోరారు.




# నల్గొండలో ప్రతి ఇంటికి 24 గంటల తాగునీరు: మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ బ్యూరో, శుభోదయ డైనమిక్** నల్గొండ పట్టణంలోని ప్రతి డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైన్లు పూర్తి చేసి ప్రతి ఇంటికి 24 గంటల తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.ఆదివారం నల్గొండ తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు రూ.64.07 లక్షల విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పట్టణ తాగునీటి ప్రాజెక్టుకు రూ.83 కోట్లతో శంకుస్థాపన జరిగిందని, అదనంగా రూ.300 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్పొరేషన్ హోదాతో కేంద్రం నుంచి మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని, మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, తహసీల్దార్ పరశురాం తదితరులు హాజరయ్యారు. అనంతరం సాయినగర్‌లో నిర్మాణంలో ఉన్న పెద్ద డ్రైన్ పనులను మంత్రి పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుక్కడపు బాలకృష్ణ సన్మానం చేసిన ఆర్ఎంపీ సుందర్ రావు




**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ కోర్ట్ నందు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన కుక్కడపు బాలకృష్ణ కు లింగగిరి ఆర్ఎంపి తుమ్మ కొమ్మ, సుందర్ రావు, తుమ్మకొమ్మ సోమేశ్ శాలువా కప్పి సన్మానం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి మరో యువకుడి పరిస్థితి విషమం...!



**శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి** :రోడ్డు ప్రమాదంలో యువ ఫోటోగ్రాఫర్ మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ 19 సంవత్సరాలు, అతని స్నేహితుడు బొజ్జ తండాకు చెందిన గుగులోతు గోపి రాములు(21) ద్విచక్ర వాహనంపై కోదాడ కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో చిలుకూరు మండలం సీతారామపురం గ్రామ శివారు కోదాడ.... జడ్చర్ల జాతీయ రహదారి 167 పై ముందు ఉన్న లారీని ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న నరసింహ వెనుక కూర్చున్న కొంద తీవ్రంగా గాయపడ్డారు సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఇద్దరినీ హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. అక్కడ వైద్యులు నరసింహను పరీక్షించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు గుగులోతు గోపి రాములు పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన నరసింహను పోస్టుమార్టం నిమిత్తము హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. నరసింహ మరణ వార్త మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న చిలుకూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## రాఘవపురం ఎక్స్ రోడ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కోల కృష్ణ గౌడ్



**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే ఆగస్టు 2** మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ ప్రధాన కార్యదర్శిగా కోలకృష్ణ గౌడ్ ఎన్నికయ్యారు గ్రామ ప్రజల మేరకు ప్రజల్లో అందుబాటులో ఉంటానని ప్రజల కోసం పనిచేస్తానని తెలియజేశారు నాకు సహకరించిన గ్రామ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్ ఉప సర్పంచ్ తాటికొండ సుజిత్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్. వార్డు మెంబర్స్ నా తోటి కార్యకర్తలు గ్రామ ప్రజలు నా యొక్క ధన్యవాదాలు

## దశదినకర్మలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే ఆగస్టు 2** మోతే మండలం సూర్యపేట కృష్ణ నగర్ లో ఇటీవల మరణించిన స్వర్గీయ మిక్కిలి లేని సీతారాములు సతీమణి మిక్కిలి లేని వెంకమ్మ దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల గురుకృష్ణ. మిక్కిలి నే నీ రాము. బాలాజీ. నల్లాల శ్రీను. మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ జెండా దిమ్మె ధ్వంసంపై నాయకుల ఆగ్రహం



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** నేరేడుచర్ల మండలం బోడలదిన్నె గ్రామంలో నిర్మించిన తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను ధ్వంసం చేయడాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, ప్రధాన కార్యదర్శి చందమళ్ల వెంకన్న ఖండించారు. ఘటనాస్థలాన్ని సందర్శించి పరిశీలించిన వారు, ఇటువంటి చర్యలు గ్రామంలోని ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తాయని అన్నారు. ఘటనపై పార్టీ అధిష్టానానికి నివేదించి, జిల్లా ఎస్పీతో పాటు ఉన్నత పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

